batukammanews.com
TEL/2019/78873
బతుకమ్మ
30 అక్టోబర్ 2026
శుక్రవారం
తాజా వార్తల సద్దిమూట

ఆర్ఓబి నిధుల విడుదలకు
ఆర్థికమంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్

నిజామాబాద్ నగరంలోని మాధవ నగర్ ఆర్ ఓ బినిర్మాణానికి సంబంధించిన రూ.8.68 కోట్ల పరిపాలన పరమైన అనుమతులు ఇవ్వాలని రాష్ట్రఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కను నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి కోరారు.

– హైదరాబాద్, బతుకమ్మ

2 లో

మున్సిపల్ వాహనాలు...

- ప్రమాదం జరిగిన ట్రాక్టర్ ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో
- రిజిస్ట్రేషన్లు లేని వాహనాలు ఇంకొన్ని
- దృష్టి సారించని ఆర్టిఏ

బీమా లేకుండానే చక్కర్లు



నగర పురపాలికలో ఉన్న శానిటేషన్ వాహనాలు బీమా లేకుండానే ధీమాగా తిరుగుతున్నాయి. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ప్రతి వాహనానికి భీమా చేయిస్తే... ప్రమాదం జరిగిన, వాహన మరమ్మతుల్లోనూ ఖర్చు భారం తగ్గుతుంది. చెత్త తీసుకొని డంపింగ్ యార్డ్‌కు వెళ్లేందుకు రవాణా యోగ్యమైన వాహనాలు నిత్యం తిరుగుతుంటాయి. వీటిని పర్యవేక్షించే సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వాహన స్థితిగతులు మారుతున్నాయి.నగరంలో చెత్త సేకరణ కోసం 13 మహేంద్ర ట్రాక్టర్లు, 20 హాలాండ్ ట్రాక్టర్లు, 7 ఐచర్లు, 43 టాటా ఇండ్ర, 24 టాటా ఏస్ లు తిరుగుతున్నాయి.

– నిజామాబాద్, బతుకమ్మ

2 లో

2 లో

ఇ కోర్టు సర్వీసెస్‌లతో
నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మీ

బహుళ ప్రయోజనాలు

న్యాయవ్యవస్థ డిజిటల్ మార్పు దిశగా వేగంగా పయనిస్తున్నదని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవిఎన్ భారత లక్ష్మీ తెలిపారు.జిల్లాకోర్టు ప్రాంగణంలో ఇ సేవా కేంద్రాన్ని ఆమె తన సహచర అదనపు జిల్లాజడ్జిలు సుగాలి నారాయణ,దారావత్ దుర్గా ప్రసాద్,క్షత్రి ఉషారాణి,నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు లతో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. బెయిలు దరఖాస్తులు మినహా మిగతా అన్ని రకాల సివిల్ కేసులలో దాఖలు చేసే ప్రతి సివిల్ దావాలు అన్నియు ఇ కోర్టు సేవా కేంద్రంలోనే దాఖలు చేయడానికి అవకాశం ఉన్నదని అన్నారు.

– నిజామాబాద్ లీగల్,బతుకమ్మ

మంత్రిని కలిసిన బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడ రాజకీయ పరిణామాలపై మంత్రికి వినతి

సీనియర్ కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ

2 లో

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని పట్టు కండువాతో ఘనంగా సన్మానించి, భగవద్గీతను బహూకరించారు.

– బాన్సువాడ, బతుకమ్మ

మున్సిపల్ చైర్ పర్సన్ భర్త పెత్తనంపై
బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల గుస్సా..

కామారెడ్డి బల్దియాలో పొత్తుల పార్టీల మధ్య ముదిరిన వివాదం

చైర్ పర్సన్ భర్తను మెడపట్టి గేంటివేస్తామని గులాబి కౌన్సిలర్‌ల వార్నింగ్

2 లో

కామారెడ్డి బల్దియాలో పొత్తులతో జరుగుతున్న పాలన వ్యవహారంపై విపక్ష సభ్యులు జంగ్ సైరన్ మోగించారు. సుమారు ఏడు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ లేకపోవడంతో బిఆర్ఎస్ మద్దతుతో కామారెడ్డి మున్సిపాలిటీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. కామారెడ్డిలో ఎక్కువ మెజార్టీ స్థానాలు గెలిచినప్పటికీ అధికార పీఠం దక్కించుకునేందుకు అవసరమైన మెజారిటీ బిజేపికి దక్కకపోవడంతో ప్రతిపక్షం గా క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ లు కలిసి అధికారం చెలయిస్తుండగా పొత్తులతో ఏర్పడిన బల్దియా పాలన పై చైర్ పర్సన్ భర్త పేత్తనం పెరగడం పై కౌన్సిల్ లో సభ్యులు కాని వ్యక్తి అజమాయిషి పై గులాబీ పార్టీ కౌన్సిలర్ లు గరం గరం గా ఉన్నారు.

– కామారెడ్డి, బతుకమ్మ

మున్సిపల్ చైర్ పర్సన్ భర్త పెత్తనం పై బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌ల గుస్సా

మొదటి పేజీ తరువాయి....
నిన్న మొన్నటి వరకు బీజేపీ ప్రతిపక్ష పార్టీగా బల్దియాలో జరుగుతున్న అవినీతి ఆక్రమాలతో పాటు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. దానికి ఇప్పుడు అధికార పార్టీ మిత్రపక్షంగా ఉన్న గులాబీ పార్టీ సైతం చైర్ పర్సన్ భర్త పెత్తనం పై జంగ్ సైరన్ మోగించింది. గురువారం బల్దియా కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ లు సమావేశమై కామారెడ్డి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెత్తనం పై కమీషనర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. చైర్ పర్సన్ భర్త గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఇకపై చైర్ పర్సన్ భర్త మున్సిపాల్టిలో అడుగు పెడితే మెడపట్టి గేంటివేస్తామని వార్నింగ్ ఇవ్వడం కలకలం రేగింది.

అగ్గి రాజేసింది బతుకమ్మ ఉత్సవాల ఎర్పాట్లు...
కామారెడ్డి జిల్లా కేంద్రంలో బతుకమ్మ ఉత్సవాలు ప్రతిఎటా అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ సారి బల్దియా బతుకమ్మ ఉత్సవాలు, నిమజ్జన ఎర్పాట్లపై సమావేశం నిర్వహించకుండా తూతూ మంత్రంగా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేశారని బిజేపి నిమజ్జనం రోజున ఫైర్ అయింది. బల్దియా అధికారుల నీర్లక్ష్యం కారణంగా మహిళలు బతుకమ్మ నిమజ్జనంలో సెల్ ఫోన్ లైట్ల వెలుగులో చేశారని ఆరోపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే విషయం బిజెపి బిఆర్ఎస్ కౌన్సిలర్ లు తోడయ్యారు. బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా వార్డులలో గుంతల పూడ్చివేత కోసం రూ.28 లక్షలు మంజూరు చేసిన పనులు ఎందుకు చేయలేదు, అ నిధులు ఏమయ్యాయి అని గుస్సా అయ్యారు. వినాయక, దుర్గా మాత విగ్రహల నిమజ్జనం తరువాత చెరువులో మిగిలిన స్క్రాప్ ని అమ్ముకున్నారని ఆరోపిస్తున్నారు. బల్దియా ఎన్నికలు జరిగిన తరువాత ఇప్పటి వరకు 49 వార్డులలో 50 వేల పనులు చేపట్టలేదని గరం గరంగా ఉన్నారు కౌన్సిలర్లు. పట్టణంలో సమస్యలు తీవ్రంగా ఉన్న కౌన్సిల్ సమావేశం ఎందుకు నిర్వహించడం లేదని ప్రతిపక్ష, విపక్ష కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ భర్త ప్రైవేట్ వసూళ్లపై

కార్పొరేటర్ల గరం గరం...
కామారెడ్డి బల్దియాలో మున్సిపల్ చైర్ పర్సన్ భర్త ఆగడాలు మీతి మీరాయని కౌన్సిలర్ లు ఆరోపణలు చేస్తున్నారు. గత పనులు చేసిన కాంట్రాక్ట్ ల వద్ద అధిక మొత్తంలో కమీషన్ వసూలు చేశాడని మండిపడుతున్నారు. బల్దియాలో వసూళ్లకు చైర్ పర్సన్ భర్త ప్రైవేట్ గా గ్రూప్ ఏర్పాటు చేసి కలెక్షన్ చేస్తున్నాడని ఆరోపించారు. ఆక్రమ నిర్మాణ పనులను అడ్డుకున్న ఔట్ సోర్స్ ఉద్యోగులను తోలిగించి తన మనుషులను పెట్టుకున్నారని దానికి బల్దియా అమోదం తెలుపలేదన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సిసి కేమోరాల యాక్సెస్ చైర్ పర్సన్ వద్ద కాకుండా ఆమే భర్త వద్ద ఉండటం ఎమిటని ప్రశ్నిస్తున్నారు. ఆక్రమ నిర్మాణాలపై ప్రతిపక్ష పార్టిలు, విఫక్ష కౌన్సిలర్ అభ్యంతరం వ్యక్తం చేస్తే కమిషనర్, టిపిఓలను పనులను అపకుండా బేదిరిస్తున్నారని మండిపడుతున్నారు. రెండు నెలలుగా మున్సిపల్ చైర్ పర్సన్ పనులపై సంతకాలు చేయడం లేదని తెలిపారు. బల్దియాకు సంబంధం లేని వ్యక్తి మున్సిపాల్టిపై పెత్తనంను సహించేది లేదని, మెడ పట్టి గుంటి వేస్తామని వార్నింగ్ ఇవ్వడం కలకలం రేపింది. బల్దియాలో అధికారం కోసం బిఆర్ఎస్, కాంగ్రెస్ ల పోత్తు పోడిచిన ఎడు నెలలకు విబేదాలు రావడం కలకలం రేపుతోంది. పాలన పగ్గాల కోసం వైరిఫక్షాలైన కాంగ్రెస్ బిఆర్ఎస్ పొత్తు పెట్టుకుని, మున్సిపాల్టి పై చైర్ పర్సన్ భర్త పెత్తనం మిత్ర బేధం కు దారి తీసే అవకాశాలు పెరుగుతున్నాయి. అసలు మెజార్టి లేకున్న పాలన పగ్గాలు చిక్కించుకుని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బిజేపి కౌన్సిలర్ లు కొరకరాని కొయ్య గా ఉన్నారు. బిజెపి , బిఆర్ఎస్ తోడు అయితే మాత్రం బల్దియాలో కాంగ్రెస్ పార్టి అధికారానికి గండిపడే అవకాశాలు ఉన్నాయి.

22 ఏ నిషేధిత భూముల పేరుతో పేదలను వేధిస్తే ప్రజా ప్రతిఘటన తప్పదు

అటవీ అధికారుల వేధింపులను ఆపాలి.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో రాజకీయ పక్షపాతం విడనాడాలి.

ఛలో సబ్ కలెక్టర్ కార్యక్రమం ను విజవంతం చేయండి.

అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) స్టేట్ ప్రెసిడెంట్ వి.ప్రభాకర్

బీమ్ గల్/ఆర్మూర్ , బతుకమ్మ :ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదలు, రైతులను 22ఏ నిషేధిత భూముల పేరుతో వేధిస్తే ప్రజా ప్రతిఘటన తప్పదని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) స్టేట్ ప్రెసిడెంట్ వి . ప్రభాకర్, స్టేట్ సెక్రటరీ బి . దేవారంలు హెచ్చరించారు.మండలంలోని రహత్ నగర్, తాళ్లపల్లి, దేవునిపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశాల్లో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) స్టేట్ ప్రెసిడెంట్ వి . ప్రభాకర్, స్టేట్ సెక్రటరీ బీ . దేవారం లు మాట్లాడారు..భూముల సమస్యల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం న్యాయబద్ధంగా పరిష్కరించాలని, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అటవీ అధికారులు ప్రజలను వేధింపులకు గురిచేయకుండా, భూముల సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించాలని కోరారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అధికార పార్టీకి చెందిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలను గుర్తించి, ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా నిజమైన అర్హులకు ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయ అనుబంధాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ అందాలని స్పష్టం చేశారు. పేదల భూములకు రక్షణ కల్పించడం, అటవీ అధికారుల వేధింపులను అరికట్టడం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించడం ప్రభుత్వ బాధ్యత అని వారు అన్నారు. పేదలు, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పేదలు, రైతులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని, భూముల సమస్యల పరిష్కారం కోసం, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని వి.ప్రభాకర్, బి.దేవారంలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవునిపల్లి సర్పంచ్ లాకవత్ శేఖర్, ఉపసర్పంచ్ గంగసాయిలు, మాజీ సర్పంచ్ గడ్డ గంగారాం, మాజీ ఉపసర్పంచ్ మాలవ్ రాంచందర్, సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కె రాజేశ్వర్, ఏఐయుకెఎస్ ప్రధానకార్యదర్శి ఆర్ దామోదర్, డివిజన్ నాయకులు జిలకర నడిపినర్సయ్య, బి శ్రావణ్, జి మోహన్, బొగ్గం ప్రసాద్, బి.చిన్నగంగారాం, ధర్మపురి, భూక్య నరేష్, బి.దేవదాస్, సీపీఐ (ఎం. ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు జీ కిషన్, మాజీ ఎంపీటీసీ జి సత్యనారాయణ, ఏఐయుకెఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ దామోదర్, ఏరియా అధ్యక్షులు వి.బాలయ్య, బి రాజేశ్వర్, టి.బాలయ్య, డి.గంగాధర్, డివిజన్ నాయకులు డి. నర్సయ్య , బి.గౌరీ, పందిరి లక్ష్మి, డి.ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వాహనాలు ..బీమా లేకుండానే చక్కర్లు

మొదటి పేజీ తరువాయి....
మూడు కంపాక్టర్లు, మూడు స్వీపింగ్ మెషిన్లు, ఒకటి సక్కింగ్ మిషన్, ఒకటి జెట్టింగ్, ఒకటి సక్కింగ్, జెట్టింగ్ (రెండు కలిపిన) మెషిన్లు ఉండగా, వీటితో మురుగు కాలువలు, రోడ్లపై దుమ్ము శుభ్రం చేసేందుకు వాడుతున్నారు.

ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో ట్రాక్టర్

నూతనంగా కొనుగోలు చేసిన న్యూ హాలండ్ ట్రాక్టర్ కొన్ని నెలల్లోనే ప్రమాదానికి లోనైంది. రిజిస్ట్రేషన్ లేకపోవడంతో ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో వదిలేశారు. దీని భాగాలను ఒక్కొక్కటిగా దొంగలు ఎత్తుకెళ్లిపోయారు.
రిజిస్ట్రేషన్లు లేని వాహనాలు: మున్సిపల్ శాఖలో ఉన్న వాహనాలకు బీమా లేకపోవడంతో పాటు కొన్నింటికి రిజిస్ట్రేషన్లు లేకుండానే యదేచ్ఛగా నగరంలో తిప్పుతున్నారు. ఇందులో కంపాక్టర్లు, స్వీపింగ్ మెషిన్లు, సక్కింగ్, జెట్టింగ్ వాహనాలకు రిజిస్ట్రేషన్ చేయించకుండానే ఉంచినట్లు తెలిసింది. ఇంజనీరింగ్ విభాగంలో ఉన్న వాటిలో కొన్ని ట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ పేపర్లు లేవని సమాచారం.

దృష్టి సారించని ఆర్టిఏ:

సామాన్యుల రవాణా వాహనాలు రోడ్డు ఎక్కితే బీమా లేదని, రోడ్ టాక్స్ కట్టలేదని ఆర్టిఏ అధికారులు చాలా చలానలు వేస్తుంటారు. మున్సిపల్ శాఖకు చెందిన శానిటేషన్ వాహనాలు నగరంలో తిరుగుతుంటే ఏ ఒక్కదానిని నిలిపి పత్రాలను పరిశీలించిన దాఖలాలు లేవు. ఆదర్శంగా ఉండాల్సిన మున్సిపల్ శాఖ వాహనాలకు సంబంధించిన భీమా (ఇన్సూరెన్స్), పన్నులు కట్టకుండా ఉండడం ఎంతవరకు సమంజసమో అధికారులకే తెలియాలి.

ఇ కోర్టు సర్వీసెస్‌లతో

బహుళ ప్రయోజనాలు

మొదటి పేజీ తరువాయి....
ఇ కేంద్రంలో దాఖలు అయినవెంటనే సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లు వాటిని డిజిటలైజ్ చేస్తారని ఆమె వివరించారు.డిజిటలైజ్ అనంతరం ఫైల్స్ అన్ని సం బంధిత కోర్టులకు పంపించడం జరిగితుందని పేర్కొన్నా రు.కన పడని ఫైళ్ళు,కనబడే ఫైళ్ళు అనే రెండు రకాల రూపాలను మనం చూస్తున్నామని అన్నారు. సాంకే తికతను అందిపు చ్చుకుని డిజిటల్ యుగంలో న్యాయ స్తానాలు అడుగులు వేస్తున్నాయని ఆమె తెలిపారు. అరచేతిలో వైకుంతం చూపి స్తున్నారనే అనే నానుడి నిజం అవుతున్న దని నేడు అం దరు స్మార్ట్ ఫోన్ వాడు తున్న డిజిటల్ కాలంలో న్యాయా ర్తులందరు తమ తమ ఫోన్ లలో కోర్టుల సమస్త సమా చారం చూసుకునే వీలు ఏర్పడు తున్నదని ఆమె వివరిం చారు. మారుతున్న కాలంతో పాటు న్యాయ వ్యవస్థ మారు తున్నదని అంతి మంగా లబ్ధిదారులు ప్రజలేనని జిల్లాజడ్జి భారత లక్ష్మీ తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జిలు అజయ్ ఉల్లం,ముద్దసాని నీలిమ,చైతన్య అంగరి, జూనియర్ సివిల్ జడ్జిలు పాముజుల శ్రీనివాస్ రావు,వడ్డి హరి కుమార్,జిల్లాకోర్టు ముఖ్య పరిపాలన అధికారి గోవింద్ రావు,జిల్లాకోర్టు సెంట్రల్ నజరత్ ప్రకాష్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు

అనంతరం బాన్సువాడ నియోజకవర్గంలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలను మం త్రి దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్ట పడుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలకు తగిన గుర్తింపు,న్యాయం కల్పించాలని మం త్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం ప్ర భాకర్ బాన్సువాడలోని పరిస్థితులను పార్టీ అధిష్టా నం దృష్టికి తీసుకెళ్లి సీనియర్ నాయకులు, కార్యక ర్తలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చి నట్లు నా యకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బా న్సువాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, పటో ళ్ల దేవేందర్ రెడ్డి, నాయకుడు,రెడ్డి సం ఘం ప్రధాన కార్యదర్శి బోర్లం చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

ఆర్ఓబి నిధుల విడుదలకు ఆర్థికమంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్

గురువారం హైదరాబాద్ లో ప్రజా భవన్ లోఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఎంపీ అరవింద్ ధర్మ పురి కలిసారు. తనవినతి తో ఆర్థిక మంత్రి సాను కూలంగా స్పందించారని, త్వరలో నిధులు విడుదల అవుతాయనిఎంపి ఆశాభావం వ్యక్తం చేశారు.

పోక్సో కేసులో యువకుడికి జీవిత కారాగార శిక్ష

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :పదిహేనేళ్ల బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుని పలుమార్లు లైం గిక దాడులు చేసిన ఇరవై ఐదేళ్ల యువకుడు జగడం శ్రీకాంత్ కు పోక్సో చట్టంలోని సెక్షన్ ప్రకారం జీవిత కారాగార శిక్షతో పాటు పదివేల రూపాయల జరి మానా, భారతీయ నాగరిక సంహితలోని సెక్షన్ ప్రకారం 11 సంవత్సరాల కఠిన జైలుశిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా విదిస్తూ నిజామాబాద్ ప్రత్యేక పోక్సో కోర్టు ఇంచార్జి స్పెషల్ సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ గురువారం తీర్పు చెప్పారని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ రెడ్డి తెలిపారు. ఎపిపి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బోధన్ పట్టణంలోని పదిహేను సంవత్సరాల బాలిక ప్రతిరోజు కళాశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేది బాలిక కదలికలు కనిపెట్టిన మోస్రా మండలం చింతకుంట గ్రామానికి చెందిన జగడం శ్రీకాంత్ ఆమె వెంటపడుతు ఆమె మాట్లాడకున్న మాట్లాడుతు తన సెల్ ఫోన్ నంబర్ ఇచ్చి ఫోన్ చేయమని వేదించేవాడు. 2024 డిసెంబర్ 9 న ఆమెను ఎలాగో అలాగా ఒప్పించి బోధన్ నుండి నిజామాబాద్ రైల్వే స్టేషన్ కు తీసుకుని వచ్చి ఇక్కడి నుండి రైల్వే ట్రైన్ లో విజయవాడ చేరుకున్నాక ఒక గుడిలో పెళ్లి చేసుకున్నారు. మళ్లీ అక్కడి నుండి నిజామాబాద్ నగరానికి చేరుకుని మిర్చి కంపౌండ్ లో తెలిసిన స్నేహితుని ఇంటిలో ఒకరోజు ఉండి హైదరాబాద్ లోని హనుమాన్ నగర్ లో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని అక్కడ ఉంచారు. అక్కడ ఉన్నన్ని రోజులు శ్రీకాంత్ పలుమార్లు లైంగిక దాడులకు పాల్పడినట్లు బాలిక తెలిపింది. కోర్టు నేర న్యాయ విచా రణలో ముద్దాయి శ్రీకాంత్ పై నేర అభియోగాలు రుజువు అయినట్లు జడ్జి దుర్గా ప్రసాద్ తమ తీర్పులో రాశారు . భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 64(2)(ఎ)పెళ్లి పేరిట లైంగిక సంబంధం పెట్టుకోవడం ప్రకారం పదకొండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా ఆరు నెలల జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1) తీవ్రమైన లైంగిక దాడులు చేసిన ప్రకారం జీవిత కారాగార శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా విదించారు. జరిమానా చెలించని యెడల అదనంగా ఆరు నెలల జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు.

బాలికకు లక్ష రూపాయల పరిహారానికి సిపార్సు.

బాలిక తీవ్రమైన లైంగిక దాడులకు గురై శరీరక??మానసిక హింసలు ఎదుర్కొన్నందున లక్ష రూపాయల పరిహారం చెల్లించే విదంగా న్యాయ పరమైన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు సిపార్సు చేశారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

ఎంపీడీఓ సంతోష్ కుమార్

భీమ్ గల్, బతుకమ్మ :వర్షాభావ పరిస్థితుల రీత్యా భూగర్భ జలాలు అడగంటుతున్న దరిమిల నీటి పొదుపుగా వాడుకోవాలని ఎంపీడీఓ సంతోష్ కుమార్ సూచించారు. గురువారం మండలం బాబా నగర్ కాలనీలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసశీ రూ. 1.50 లక్షలతో నూతనంగా వేసిన పైపులైను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలినినో దృష్ట్యా ప్రజలందరూ నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వాడుకోవాలని కోరారు.అదేవిధంగా ప్రతి గ్రామంలో కమ్యూనిటీ

ఇంకుడు గుంతలు,ప్రతి ఇంటి దగ్గర వ్యక్తిగత ఇంకుడు గుంతలు తవ్వుకొని నీటి సంరక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు

పేదల భూములను 22- ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించాలి!

నవంబర్ 2న ఛలో సబ్ కలెక్టర్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

ఎఐయుకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్ పిలుపు

బీంగల్, బతుకమ్మ:పేద ప్రజల భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి, వారికి తమ భూములపై హక్కులు కల్పించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలందరికీ ఎలాంటి జాప్యం లేకుండా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. బీంగల్ మండలంలోని తాళ్లపల్లి చౌరస్తాలో బుధవారం నాడు ఎఐయుకేఎస్ ఆధ్వర్యంలో జరిగిన రైతుల సమావేశం లో మాట్లాడిన ఆయన, పేదలు సాగు చేసుకుంటున్న, నివాసం ఉంటున్న భూములను 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వారు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. భూములపై హక్కులు లేకపోవడంతో పేదలు తమ భూములను విక్రయించుకోలేక, ఇతర అవసరాలకు వినియోగించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం పేదల సమస్యలను గుర్తించి, వారి భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేసి, సొంత ఇంటి కలను నెరవేర్చాలని కోరారు. పేదల భూముల సమస్యల పరిష్కారం, అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తదితర డిమాండ్ల సాధన కోసం నవంబర్ 2న నిర్వహించనున్న ఛలో సబ్ కలెక్టర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వి. ప్రభాకర్ ప్రజలకు, రైతులకు, పేదలకు పిలుపునిచ్చారు. పేదల హక్కుల సాధన కోసం ప్రజలందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి దేవరాం, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి కె రాజేశ్వర్ , ఎఐయుకేఎస్ ఆర్మూర్ డివిజన్ ప్రధానకార్యదర్శి రిక్క దామోదర్, డివిజన్ ఉపాధ్యక్షులు జి నడ్పినర్సయ్య, డివిజన్ నాయకులు, ఎం శ్రావణ్, బి మోహన్, మండల నాయకులు అంబిక గంగాధర్, ఎస్ ధర్మపురి జి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ఎదుర్కోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

ఎఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

మోపాల్, బతుకమ్మ:ఎల్ నినో ప్రభావంతో రాబోయే (రబీ సీజన్) కాలాన్ని ఎదుర్కోవడానికి గాను చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఖరీఫ్ లో రైతులు తీసుకున్న రుణాల వడ్డీని మాఫీ చేస్తూ రుణాలను వాయిదా రీ షెడ్యూల్ చేయాలి అన్నారు. గురువారం నిజామాబాద్ రూరల్ మండలంలోని కాలుర్ గ్రామం లో ఎఐకేఎంఎస్ మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమేశంలో ఎఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ.రబి సీజన్ లో వరికి బదులు ఆరుతడి పంటలవైపు రైతులని మల్లించాలి అని కోరారు. పొద్దుతిరుగుడు,శనిగేలు,మక్కజొన్న,జొన్న,మినుమలు,పెసర్లు,ఆవాలు, కుసుమ తదితర పంటలు. ఈ పంటలకు ఎస్టి ,ఎస్ సి రైతులకు ఉచితంగాను మిగిలిన రైతులకు 80 శాతం సబ్సిడీతో అందించాలన్నారు. ప్రభుత్వం మొత్తమే పంటలు వేయ్య వద్దంటే క్రాఫ్ హాలీడే ప్రకటిస్తే ఒక ఎకరానికి 10 వేల రూపాయలు ఇవ్వాలి. నీటి నిల్వలను పెంచుకోనెందుకు గాను,కాలువ,చెరువు,కుంటలు,చెక్ డ్యామ్ లు నిర్మించాలి (కరువు నిధులతో) కరువు మండలాలు ప్రకటించని ప్రాంతాలలో రైతులు పంటలు వేసుకునేందుకుగాను సెల్ఫ్ డెకరేషన్ ఏమి ఇవ్వనవసరం లేదు అని పెర్కొన్నారు. ఇంకా కరువు ఉన్న మండలాలు ఉంటే వాటిని కూడా కరువు ఉంటే గనుక కరువు మండలాలుగా ప్రకటించాలి (మన పరిశీలన తర్వాత) కరువును ఎదుర్కోవడానికి గాను లేదా కరువు నివారణకు ప్రభుత్వాల వద్ద ఉన్న విపత్తు నిధులను ప్రకటించి వాటిని వాడుకోవాలి అని తెలిపారు. కరువులో అన్ని రకాల ప్రజలను ఆదుకోవడానికి గానూ రేషన్ షాపుల ద్వారా ఇస్తున్న బియ్యం ఒక్కొక్కరికి 6కిలోలకు బదులు 10 కిలోలు ఇవ్వాలి . దీనితో పాటు నిత్యవసర సరుకులు మంచి నూనె, పప్పులు, కారం, చింతపండు, సబ్బులు, తదితర 9 రకాల సరుకులు అందజేయాలి అని కోరారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పనులను 200 రోజులకు పెంచుతూ రోజు కూలి 700 రూపాయలు ఇవ్వాలి అని తెలిపారు. రైతులను రుణ విముక్తులు చేయడానికి గాను రుణ ఉపశమన చట్టాన్ని అమలు చేయాలి. ఆగిపోయిన మంచిప్ప 21 ప్యాకేజ్ పనులకు తగిన నిధులు కేటాయించి పనులు పూర్తి చెయ్యాలి అని కోరారు. మూతపడిన బోధన్ షుగర్ ప్యాక్టరీ,సారంగాపూర్ ఎన్సిఎస్ఎఫ్ ఫ్యాక్టరీలను తెరిపెంచి,రైతులను చెరుకు పంట వైపు మల్లించాలి అని తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు కత్తుల సాయిలు,వేల్పుల రవి,కే రజిత,సరికేలా సాయిలు,హైమత్ బి,కొప్పుల గంగామణి,పి మానస తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శ్రీరామ్ ఫైనాన్స్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ

బాన్సువాడ బతుకమ్మ : విద్యార్థులను ప్రోత్సహించి,వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బాన్సువాడ బ్రాంచి ఆధ్వర్యంలో గురువారం స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బాన్సువాడ పట్టణంలోని సింధు విద్యాలయం,హస్గుల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ పత్రాలను సంస్థ రీజనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా యువ మేధస్సుకు ప్రోత్సాహం ఉజ్వల భవిష్యత్తుకు బాట అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.4 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందిస్తున్నట్లు వెల్లడించారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ,కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంస్థ కలెక్షన్ మేనేజర్ దుర్గ ప్రసాద్‌తో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ

142 లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడ, బతుకమ్మ : వర్ని మండల కేంద్రంలోని జనరల్ ఫంక్షన్ హాల్‌లో గురువారం తెలం గాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. వర్ని, చందూర్, కోటగిరి, పోతంగల్, మోస్రా, రుద్రూర్ మండలాలకు చెందిన మొత్తం 142 మంది లబ్ధిదారులకు రూ.1,42,16,472 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ ప్రభుత్వం పేద కుటుంబా లకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తోందని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అనుమతులు లేని అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ సిటి, బతుకమ్మ: నిజామాబాద్ జిల్లాలో అసలు ఎలాంటి అనుమతులు లేకుండా 2027- 2028 విద్యా సంవత్సరానికై జూనియర్ కాలేజీ అడ్మిషన్లు చేస్తున్నటువంటి రిసోనెన్స్ యాజమాన్యం కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు టిఎస్ఏ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల. మాట్లాడుతూ అసలు ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ ప్రక్రియ చేయడం ఏమిటని ప్రశ్నించారు. బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ విద్యా సంవత్సరం పూర్తికాకుండా వచ్చే విద్యా సంవత్సరానికి జూనియర్ కళాశాల అడ్మిషన్స్ చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వ కళాశాలలకు అదే విధంగా ప్రైవేటు కళాశాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు అసలు విద్యాశాఖ నుంచి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంత విచ్చల విడిగా అడ్మిషన్ ప్రక్రియ చేపట్టడం ఏమిటని తక్షణమే ఆ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఇంటర్మీడియట్ నుంచి గుర్తింపు వచ్చిన తర్వాతనే అడ్మిషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ని కలుస్తామని అవసరమైతే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు వెళ్లి ఆ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నా అన్నారు.

రెవిన్యూ రికార్డులలో తప్పులను సరిదిద్దేందుకు లంచం

రూ.22 వేల లంచం తీసుకుంటు ఎసిబికి చిక్కిన జిపిఓ

మంచిర్యాల, బతుకమ్మ:రెవెన్యూ రికార్డులో తన తండ్రి పేరు తప్పుగా నమోదు అయిందని వాటిని సరిదిద్దాలని గ్రామ పాలన అధికారిని అడిగితే లంచం డిమాండ్ చేసిన సంఘటన మంచిర్యాల జిల్లాలో వెలుగు చూసింది. ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులు గురువారం మంచిర్యాల జిల్లా మోసం గ్రామ జీపీవో డి.శ్రీనివాస్ 22 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రెవెన్యూ రికార్డులో తప్పులను సరిదిద్దేందుకు లంచం డిమాండ్ చేయడంతో అన్నదమ్ములిద్దరు ఏసీబీని ఆశ్రయించారు. జీపీవోను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపర్చినట్లు అధికారులు తెలిపారు.

రూ.20 లక్షల నిధులతో

అభివృద్ధి పనులకు శ్రీకారం

38,40వ డివిజన్లలో భూమిపూజ చేసిన నగర మేయర్ కూరగాయల ఉమారాణి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నగర అభివృద్ధిలో భాగంగా కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్‌కు కేటాయించిన రూ.20 లక్షల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం 38వ డివిజన్‌లో సీసీ డ్రెయిన్, కల్వర్టు నిర్మాణ పనులకు, 40వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, స్థానిక కార్పొరేటర్ ప్రవీణ్ యాదవ్, నరేందర్, కాంగ్రెస్ నాయకులు శివచరణ్, భక్తవత్సలం, వాహిద్, స్థానిక ప్రజలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు

అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

యాసంగిలో వరి సాగు వద్దని రైతులకు హితవు

మాధవనగర్ ఆర్.ఓ.బీ పనులకు రూ. 42 కోట్లు కేటాయించామని వెల్లడి

నిజామాబాద్, బతుకమ్మ : ఎల్ నినో ప్రభావంతో విపత్కర పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చే వేసవి సీజన్ ముగిసే వరకు కూడా అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి హాబిటేషన్ కు రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా ముందస్తుగానే సమగ్ర ప్రణాళికను అమలు చేస్తున్నామని అన్నారు. తీవ్ర వర్షాభావం, భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్న దృష్ట్యా రబీలో వరి పంటకు సాగు నీరు అందించే పరిస్థితి లేనందున వరి వేయవద్దని రైతులకు హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ఆర్.డబ్ల్యూ. ఎస్, గ్రౌండ్ వాటర్, వ్యవసాయం, ఉద్యానవన, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారుల తో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సరఫరా, పశుగ్రాసం, యాసంగి పంటల సాగు, ఆర్ఓబీ ల నిర్మాణ పనుల పురోగతి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాల పనులు, నిజామాబాద్ కార్పొరేషన్ సహా బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాన తాగునీటి వనరులుగా ఉపయోగపడుతున్న నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తాగు నీటి అవసరాల కోసమే వినియోగించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు యాసంగిలో తక్కువ నీటి అవసరం ఉండే కూరగాయలు, పప్పు దినుసులు వంటి పంటలు విత్తుకోవాలని కోరారు. ఆరుతడి పంటలకు కూడా అవసరం మేరకే సాగు నీరు వినియోగించుకునేందుకు వీలుగా రైతుల ప్రయోజనాల కోసం అన్ని మండలాలకు సబ్సిడీపై రెయిన్ గన్స్ మంజూరు చేయాలని నిర్ణయించామ న్నారు. ఒక్కో యూనిట్ ధర 24 వేలు ఉండగా, అందులో 8 వేలు చెల్లిస్తే మిగతా మొత్తాన్ని ప్రభుత్వం రాయితీ కింద భరిస్తుందని తెలిపారు. కాగా, మూగజీవాలకు కూడా పశుగ్రాసం కొరత, నీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చోట నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, పశుగ్రాసం విత్తనాలు సబ్సిడీపై అందించాలని అధికారులకు సూచించారు. జలాశయాల లో నిలువ ఉన్న నీటిని పూర్తిగా తాగునీటి అవసరాలకు ఉపయోగించేలా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. అవసరమైన చోట పైప్ లైన్ల మరమ్మతులు చేపట్టి లీకేజీలు లేకుండా చూడాలన్నారు. తాగునీటి సరఫరాకు ఉపయోగపడు తున్న చెరువులను పూర్తి స్థాయి నీటి నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్తగా బోర్లు తవ్వించకుం డా, వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో కొనసాగుతున్న మంచి నీటి ట్యాంకుల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని సూచించారు. అవసరమైతే కూలీల సంఖ్యను పెంచాలని అన్నారు. యంచ వద్ద గల న్యాల్కల్ పంప్ హౌజ్ ద్వారా నిర్దేశిత గ్రామాలకు రక్షిత మంచి నీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా చుక్క నీరు వృధా కాకూ డదని, అదే సమయంలో ఎక్కడైనా దాహార్తి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగ ణిస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లా డుతూ ఎక్కడ కూడా నీటి వృధా జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, రక్షిత నీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించా లని కలెక్టర్ సూచించారు.

ఆర్.ఓ.బీ ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపది కన పూర్తి చేయాలి

మాధవనగర్, అర్సపల్లి ప్రాంతాలలో కొనసాగుతు న్న రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మాధవనగర్ ఆర్ఓబీ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 13 విడతలలో రూ. 42 కోట్ల నిధులు కేటాయించిందని వివరిం చారు. అర్సపల్లి ఆర్ఓబీ కి కూడా రూ. 11 కోట్ల నిధుల ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. అయినప్పటికీ కొంత మంది నాయకులు అవగాహన లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల సౌకర్యార్థం ఆర్ఓబీ ల నిర్మాణాలను నాలుగైదు నెలల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులకు గడువు విధించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లైస్ అధికారులు ప్రవీణ్, అరవింద్ రెడ్డి, మిషన్ భగీరథ అధికారులు స్వప్న, రాకేష్, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ తిరుపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికికి పీడీఎస్ యూ వినతి

డిచ్ పల్లి, బతుకమ్మ : డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిచ్ పల్లి మండల పీడీఎస్ యూ కార్యదర్శి ఎం.మున్నా, తెయు నాయకులు సంజయ్ మాట్లాడుతూ డిచ్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు సరిగా లేకపోవడంతో పాటు, మరుగుదొడ్ల సౌకర్యాలు కూడా సరిగా లేకపోవడం వల్ల ముఖ్యంగా విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడం విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఈ సమస్యలపై స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సొంత భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డిచ్ ప ల్లి మండల పీడీఎస్ యూ నాయకులు హేమ, అంజలి, నితిన్, శ్రీరామ్, అజయ్, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

31న జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం

నిజామాబాద్, అర్బన్ : సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 31న (శనివారం) ఉదయం 10.30 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం జరగనుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులచే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సకాలంలో విచ్చేయాలని కోరారు.

ఆధార్ సేవా కేంద్రంతో మరింత మెరుగైన సేవలు

ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, బతుకమ్మ : ఆధార్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు స్థానికంగానే మరింత మెరుగైన సేవలు లభిస్తాయని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వెల్లడించారు. కామారెడ్డి పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లోని బావార్చి హోటల్ ప్రక్కన భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన ఆధార్ సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ఆధార్‌కు సంబంధించిన వివిధ సేవలను సులభంగా, పారదర్శకంగా అందించాలనే ఉద్దేశంతో ఆధార్ సేవా కేంద్రాలను విస్తరించడం జరుగుతోందని తెలిపారు. ఇదివరకు ఆధార్ సేవల కోసం హైదరాబాద్ కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం నిజామాబాద్ సహా తెలంగాణలో 14 ప్రాంతాలలో ఆధార్ సేవా కేంద్రాలను కొత్తగా అందుబాటులోకి తెచ్చారని అన్నారు. దీనివల్ల ప్రజలు ఆధార్‌కు సంబంధించిన సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే సేవలు పొందేందుకు ఇవి ఉపయోగపడతాయని అన్నారు. ఆధార్ సేవా కేంద్రం ద్వారా కొత్త ఆధార్ నమోదు, ఆధార్ కార్డులో వివరాల సవరణ, చిరునామా మార్పు, పేరు, పుట్టిన తేదీ వంటి వివరాల్లో అర్హత మేరకు మార్పులు చేసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఆధార్ సేవల కోసం కేంద్రానికి వచ్చే ప్రజలు తమ వెంట అవసరమైన గుర్తింపు, చిరునామా, జనన తేదీ ధ్రువీకరణ పత్రాలను సంబంధిత సేవకు అనుగుణంగా తీసుకురావాలని తెలిపారు. వివిధ సేవలకు సంబంధించి యూఐడీఏఐ నిర్దేశించిన నిర్ణీత రుసుము మాత్రమే చెల్లించాలని సూచించారు. నిజామాబాద్ లో నూతన ఆధార్ సేవా కేంద్రం అందుబాటులోకి రావడం వల్ల నగర ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల వారికి కూడా ఆధార్ సంబంధిత సేవలు పొందడంలో సౌలభ్యం ఏర్పడిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకింగ్, వివిధ సేవల కోసం ఆధార్ వివరాలు అవసరం అవుతున్న దృష్ట్యా, ప్రజలు తమ ఆధార్ సమాచారాన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన సేవల కోసం నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధార్ ప్రాధికార సంస్థ హైదరాబాద్ ప్రాంతీయ అధికారి రత్నాకర్, ఆధార్ సేవా కేంద్రం కామారెడ్డి ఆపరేషనల్ మేనేజర్ అనిల్, నిజామాబాద్ జిల్లా ఆపరేషన్ మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఓటమి నుండి ఒక పాఠం నేర్చుకోవాలి

ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

డిచ్ పల్లి, బతుకమ్మ : డిచ్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్‌జీ ఎఫ్ మండలస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారం భించారు. అనంతరం వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్న క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని చూసి నిరుత్సాహపడకుండా ప్రతి ఓటమి నుంచి కొత్త పాఠాలు నేర్చుకుంటూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు కల్పించి, గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమనీ తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ఈ దిశగా ప్రోత్సహించాలని కోరారు. డిచ్‌పల్లికి రూ. 2.5 కోట్లతో ఎస్టీ బాలుర వసతి గృహం, డిచ్‌పల్లి మండలానికి రూ. 2.5 కోట్లతో ఎస్టీ బాలుర వసతి గృహం మంజూరైందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మానవతా సదన్‌లోని పిల్లల సంక్షేమం, విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూ. 8.5 కోట్లతో వసతి గృహం మంజూరైందని వెల్లడించారు. ఈ వసతి గృహానికి త్వరలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులతో పాటు ప్రత్యేక శ్రద్ధ అవసరమైన పిల్లలకు మెరుగైన విద్య, వసతి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

పేకాట స్థావరం పై దాడి..

- నలుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్...

రుద్రూర్ (మోస్రా): మోస్రా మండలంలోని గోవూర్ గ్రామంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు గురువారం వర్ని పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకున్నట్లు వర్ని ఎస్సై.వంశీకృష్ణారెడ్డి తెలిపారు. వారి నుంచి రూ. 15,600 నగదు, రెండు బైకులు, నాలుగు ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపడతామన్నారు

క్రాప్ హాలిడే ప్రకటించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే మనం హాలిడే ఇవ్వాలి

ఓ వైపు పంటలు ఎండిపోతుంటే.. మూసీ సుందరీకరణ ఎందుకు??

తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, బతుకమ్మ : 420 హామీలకు హాలిడే.. ఆరు గ్యారెంటీలకు హాలిడే.. క్రాప్ హాలిడే, పవర్ హాలిడే, పీఆర్సీకి హాలిడే,రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు హాలిడే ఇలా అన్నింటికీ హాలిడే ప్రకటించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే మనం హాలిడే ఇస్తే దరిద్రం పోతుందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్లు ప్రకటించిన కాంగ్రెస్.. ఇప్పుడేమో రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్లు తీసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పంటలు తామే కాపాడుకుం టామని రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సిన దుస్థితి నేడు తెలంగాణలో ఏర్పడిందని మండి పడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన కరువు వల్ల జనరేటర్లు ట్యాంకర్లతో తెలంగాణ రైతులు పంటల్ని కాపా డుకుంటున్నారని రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. రైతులు తమ పంటల్ని తామే తగలబెట్టుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పంటలను కాపాడుకోలేని పరిస్థితి, పరిశ్రమలు కరెంట్ కోతలతో ఇబ్బందులు పడే పరిస్థితి, ఉద్యోగులు తమ హక్కుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోందని మండిపడ్డారు. రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్లు తీసుకునే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో చేపట్టిన ప్రాజెక్టును వెంటనే నిలిపివేసి??ఆ లక్షన్నర కోట్ల రూపాయలను ప్రజల సంక్షేమానికి, రైతుల ఉపశమనానికి వినియోగించాలని కోరారు. మూసీ సుందరీకరణ పేరుతో రేవంత్ రెడ్డి ఆడుతున్న డ్రామాలను వెంటనే బంద్

చేయాలని డిమాండ్ చేశారు. సమ్మిట్ పేరుతో వేల కోట్ల రూపాయలను తమ ప్రచారం కోసం వృథా చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ వల్ల ఒక్క పెట్టుబడి, ఒక్క ఉద్యోగం రాలేదని, అందుకే అది గోబెల్స్ సమ్మిట్ అని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రం కరువు, కరెంట్ కోతలు, రైతుల సమస్యలతో సతమతమవుతుంటే ప్రభుత్వం మాత్రం గ్లోబల్ సమ్మిట్ పేరుతో ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. పెట్టుబడులు, ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టమైన లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎకరానికి 5 వేల అదనపు ఆర్థిక సాయం

హెచ్‌యూఎల్ ప్రతినిధుల వెల్లడి

మద్నూర్, బతుకమ్మ : మద్నూర్ మండలంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు హిందుస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ సంస్థ ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు డ్రిప్ పరికరాల కొనుగోలు కోసం కంపెనీ తరఫున ఎకరానికి అదనంగా 5 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. మద్నూర్ మండలంలోని చిన్న ఎక్లారా గ్రామంలో హిందుస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆయిల్ పామ్ విభాగం హెడ్ విజయ రామస్వామి, జనరల్ మేనేజర్ రవి

జగదీష్ చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గజానన్ కోరేతో కలిసి వారు స్థానిక ఆయిల్ పామ్ రైతులతో సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో సాగు పరిస్థితులను పరిశీలిస్తూ, రైతుల అభిప్రాయాలను, అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా మద్నూర్ మండలంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచడం, కొత్త రైతులకు ఈ పంటపై అవగాహన కల్పించడం, భవిష్యత్తులో సాగు అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సాంప్రదాయ పంటల కంటే ఆయిల్ పామ్ సాగు లాభదాయకంగా ఉంటుందని, కంపెనీ అందిస్తున్న ?5,000 అదనపు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని రైతులు పెద్ద ఎత్తున ఈ సాగు వైపు ముందుకు రావాలని ప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యూఎల్ సీనియర్ మేనేజర్లు వనోజ్ రెడ్డి, సంపత్ కుమార్, ఏరియా మేనేజర్ జాదవ్ మోహన్, ఫీల్డ్ ఆఫీసర్లు సాయి ప్రసాద్, రాజు, ఉమాకాంత్, గ్రామ సర్పంచ్ గజానన్ కోరే, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కేత్ బచావో అభియాన్‌లో భాగంగా ఆరుతడి పంటలపై రైతులు ఆసక్తి కనపర్చాలి...

ఇందల్వాయి,బతుకమ్మ:ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి, వెంగళ్‌పాడ్, వెల్లారెడ్డిపల్లి గ్రామాల్లో కేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం ఆయా గ్రామాలలో రైతులకు పంటల మార్పిడిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గి సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున వరి సాగును పూర్తిగా నివారించి, జొన్న, మినుము, పెసర, శనగ, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రామకాంత్, మనోజ్, సిర్నాపల్లి సర్పంచ్ శ్రీమతి పొగుల అనిత సాయికృష్ణ, ఉపసర్పంచ్ సుదర్శన్, వెంగళ్‌పాడ్ సర్పంచ్ మీన గంగాధర్, ఉపసర్పంచ్ మహిపాల్ నాయక్, నల్లవెల్లి సింగిల్ విండో చైర్మన్ నోముల శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, గంగారెడ్డి, ఎల్ఐసి గంగాధర్, సరస్వతి, మాజీ సర్పంచ్ రాయిసింగ్ మరియు రైతులు పాల్గొన్నారు.

భిక్కనూరు పోలీస్ స్టేషన్లో

ఎస్పి ఆకస్మితిక తనిఖీ

భిక్కనూరు,బతుకమ్మ: కామారెడ్డి జిల్లా భిక్కనూర్ పోలీస్ స్టేషన్ ను కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం ఆకస్మితిగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు కేసులు నమోదు ప్రక్రియ కేసుల దర్యాప్తుని పరిశీలించి సత్వరమే కేసులను పరిష్కరించాలని సిబ్బంది కి సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ ప్రజలకు మెరుగైన పారదర్శకమైన సేవలు అందించాలన్నారు సైబర్ మోసాలకు గురైన బాధితులకు న్యాయం జరిగేలా వారు

పోగొట్టుకున్న నగదు త్వరగా రిఫండ్ అయ్యేలా చూడాలన్నారు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని తెలిపారు ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే నేరాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్ని గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానిక ఎస్ఐకి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి వెంట కామారెడ్డి డిఎస్పీ మధుసూదన్, భిక్కనూరు సిఐ జగడం నరేష్ సిబ్బంది ఉన్నారు.

నీటి సంరక్షణ మనందరి బాధ్యత

ఎఫ్ఆర్ఓ రవి మోహన్ బట్

ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి మండల కేంద్రంలోని.ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే నీటి సమస్యలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎఫ్ఆర్ఓ రవి మోహన్ బట్ సూచించారు. భూగర్భ జలాలను కాపాడుకోవడం, నీటిని పొదుపుగా వినియోగించడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.కొత్త బోర్‌వెల్లు వేయాలంటే సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, అనుమతి లేకుండా బోర్లు వేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. వ్యవసాయంలో బిందు సేద్య పద్ధతిని వినియోగించడం ద్వారా నీటి వృథాను అరికట్టవచ్చని సూచించారు. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నిల్వ ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ వినియోగించాలని అన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు

గుంతలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. తద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాల మట్టం పెరిగేందుకు దోహదపడుతుందని వివరించారు.భవిష్యత్తులో నీటి కొరతను నివారించాలంటే ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగిస్తూ, నీటి వనరులను సంరక్షించాలని ఎఫ్ఆర్ఓ రవి మోహన్ బట్ కోరారు.

జుక్కల్ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు కీలక అడుగు

ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుతో హెచ్‌యూఎల్ ప్రతినిధుల భేటీ

మద్నూర్, బతుకమ్మ : జుక్కల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున విస్తరించేందుకు కీలక అడుగు పడింది. జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావుని హిందుస్తాన్ యూనిలీవర్ ఆయిల్ పామ్ విభాగం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ భేటీలో హిందుస్తాన్ యూనిలీవర్ ఆయిల్ పామ్ హెడ్ విజయ రామస్వామి, కామారెడ్డి జనరల్ మేనేజర్ రవి జగదీష్ చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ఉన్న అనుకూలతలు, భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు ఈ సాగుపై సమగ్ర అవగాహన కల్పించడం,తద్వారా సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ పరిధిలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు, రైతులకు మేలు చేకూర్చేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్లు వనోజ్ రెడ్డి, సంపత్ కుమార్, ఏరియా మేనేజర్ జాదవ్ మోహన్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ రాజు దేశాయ్, మాజీ సర్పంచ్ రాములు సావ్కర్, మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలి

అదనపు కలెక్టర్ రాజాగౌడ్

నిజామాబాద్ సిటీ , బతుకమ్మ : రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని అదనపు కలెక్టర్ రాజాగౌడ్ సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన రోడ్డు భద్రత జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ దిశగా సంబంధిత శాఖలు కూడా సమన్వయంతో పని చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

యాసంగి పంటల సాగుపై రైతులకు అవగాహన..

రుద్రూర్, బతుకమ్మ : ఎల్ నీనొ ప్రభావం వల్ల యాసంగి పంటల సాగుపై ఎదురయ్యే వాతావరణ మార్పులు, వాటి ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో గురువారం వ్యవసాయ

శాఖ అధికారులు గ్రామ ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు యాసంగి పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి వినియోగం, పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, సాగునీటి యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ సాగు చేయాలని రైతులకు సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా పంటలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఈ అవగాహన సదస్సులో గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్, ఉపసర్పంచ్ రేపల్లి సాయిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

వాల్టా చట్టాన్ని అతిక్రమించిన వ్యక్తికి జరిమానా

–ఇందల్వాయి ఆటవి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ వెల్లడి

ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి ఆటవి రేంజ్ పరిధిలోని ధర్పల్లి మండలంలోని కోరాట్ పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తికి గురువారం 19 200 జరిమానా విధించడం జరిగిందని ఇందల్వాయి ఆటవి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ వెల్లడించారు, ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ధర్పల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీ సమీపంలో రహదారికి ఆనుకుని ఉన్న 38 కానుగ చెట్లను ప్రభుత్వ అనుమతి లేకుండా 2002 వాల్టా చట్టం ను ఉల్లంఘించి చెట్లను నరికి వేసినట్లు పక్క సమాచారం మేరకు విచారణ జరుపగా కోరట్పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ నిందితునిగా గుర్తించి జరిమానా విధించడం జరిగిందని ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ తెలిపారు, సుమారు ఐదు ఎడ్లబండ్ల వంట చెరుకును స్వాధీనం చేసుకొని ఇందల్వాయి రేంజ్ కార్యాలయానికి తరలించడం జరిగిందని ఆయన వివరించారు, ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి చెట్లను నరికిన వాల్టా చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు వేస్తామని ఎఫ్ ఆర్ ఓ రవి మోహన్ బట్ హెచ్చరించారు

రక్తదానం చేసిన యువకులను అభినందించిన నాగేంద్రనగర్ సర్పంచ్ సందే రంజిత్

ఏర్గట్ల, బతుకమ్మ;తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఆర్మూర్ పోలీస్ సబ్ డివిజన్ వారి నిర్వహణలో 29-10-2026న ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మార్ గార్డెన్స్‌లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ఏర్గట్ల మండల నాగేంద్రనగర్ గ్రామానికి చెందిన యువకులు దండుగుల దినేష్,మరియు అలేపు సంతోష్, స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగిందని నాగేంద్ర నగర్ గ్రామ సర్పంచ్ సందే రంజిత్ తెలిపారు.ఇట్టి సందర్భంలో సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం ఎంతో అభినందనీయం అని కొనియాడారు.రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చిన ఇద్దరికీ నాగేంద్రనగర్ గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు,అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.యువత సమాజ సేవలో భాగస్వాములై, మానవత్వాన్ని చాటుకోవడం ఎంతో గర్వకారణం మీ సేవా స్ఫూర్తి మరెందరికో ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామనీ నాగేంద్ర నగర్ గ్రామ సర్పంచ్ సందే రంజిత్ కొనియాడారు.ఇట్టి రక్తదాన శిబిరంలో మెండోరా ఎస్సై సుహాసిని,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

మహిళల హక్కుల పరిరక్షణకు మిషన్ అపరాజిత అండ

ఎంపిఏ భాద్యులు భానుప్రియ, లావణ్య

భీమ్ గల్, బతుకమ్మ :మహిళల హక్కుల పరిరక్షణకు, గృహహింస బాధితులకు న్యాయం అందించేందుకు మిషన్ అపరాజిత అండగా నిలుస్తుందని కార్యక్రమ బాధ్యులు, అడ్వకేట్లు భానుప్రియ, లావణ్యలు తెలిపారు. గురువారం ఎంపీడీఓ ఆఫీసులో మిషన్ అపరాజిత -- సఖి వన్ స్టాప్ సెంటర్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, పాంప్లెట్‌లను ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాద్యులు భానుప్రియ, లావణ్య మాట్లాడుతూ మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకుని, గౌరవప్రదంగా జీవించేందుకు మిషన్ అపరాజిత సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. గృహహింస నిరోధక చట్టం (డీవీ యాక్ట్) ద్వారా మహిళలకు లభించే చట్టపరమైన రక్షణ, హక్కులపై అవగాహన కల్పించారు.డీవీ యాక్ట్ కింద బాధిత మహిళలు, పిల్లలకు రక్షణ, నివాస సదుపాయం, భరణం, పరిహారం తదితర అంశాల్లో చట్టప్రకారం న్యాయం పొందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. మహిళలు ఎలాంటి హింసకు గురైనా భయపడకుండా తమ సమస్యలను తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. మహిళల ఫిర్యాదులను స్వీకరించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 181 అందుబాటులో ఉందని, అవసరమైన మహిళలు ఈ సేవలను వినియోగించుకోవాలని వారు తెలిపారు. మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించడం, వారి హక్కులను కాపాడటం, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్..

బతుకమ్మ కథనానికి స్పందన

కల్వర్టు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశాలు..

ఇందల్వాయి అక్టోబర్ 29 బతుకమ్మ వాహనాల వేగ నియంత్రణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ,నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జాతీయ రహదారి నంబర్ 44 పై ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లి సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాన్ని గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. క్షుణ్ణంగా పరిశీలించారు. గురువారం బతుకమ్మ సంచికలో 44వ జాతీయ రహదారిపై ఒకే ప్రాంతంలో తరచు రోడ్డు ప్రమాదాలు అనే శీర్షికన గురువారం వార్త ప్రచురణ అయిన విషయం పాఠకులకు విధితమే, అదే ప్రాంతంలో కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను తనిఖీ చేసి , ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ప్రమాదాలు తరచుగా జరుగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్, నేషనల్ హైవే మేనేజర్ (టెక్) రంగారావు , హైవే కాంట్రాక్టర్ బాల్ రెడ్డితో మాట్లాడి కల్వర్టు నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల కారణంగా వాహనాల రాకపోక లకు ఇబ్బందులు కలగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే , జాతీయ రహదారిపై వాహనదారులు వేగాన్ని నియంత్రించుకునేలా తగిన ప్రదేశాల్లో స్పష్టమైన సూచిక బోర్డులు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రి వేళల్లోనూ వాహనదారులకు ప్రమాదకర ప్రాంతాలు ముందుగానే కనిపించేలా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. టోల్ ప్లాజా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ , రహదారిపై ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖతో పాటు జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ , కాంట్రా క్టర్లు , టోల్ ప్లాజా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ , నేషనల్ హైవే మేనేజర్ రంగారావు , హైవే కాంట్రాక్టర్ బాల్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మలేష్ , డిచ్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. వినోద్ , ఇందల్వాయి ఎస్ఐ శ్రీమతి సుమలత , చంద్రయాన్ పల్లి సర్పంచ్ ఆరేటి రఘు , టోల్ ప్లాజా సిబ్బంది , వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్సపల్లిలో సుదర్శన్‌రెడ్డి కాన్వాయ్ అడ్డుకున్న ఎమ్ఐఎం

ఓవైసీపై వ్యాఖ్యలంటూ

ఎంఐఎం నేతల నిరసన

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:నిజామాబాద్ నగరంలోని 14వ డివిజన్ అర్సపల్లి చెరువు వద్ద ప్రభుత్వ ప్రధాన సలహాదారులు పి. సుదర్శన్‌రెడ్డి కాన్వాయ్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానిక డివిజన్ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు వేచి ఉన్న ఎంఐఎం కార్పొరేటర్ మీర్ ముంతాజ్ అలీ,వివిధ ముస్లిం జమాత్‌ల ప్రతినిధులు ఎమ్మెల్యేను కలసి తమ సమస్యలను వివరించారు. అయితే సుధర్శన్ రెడ్డి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీపై ఎమ్మెల్యే అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ మజ్లీస్ నేతలు గరం అయ్యారు. బోదన్ నియోజకవర్గం పర్యటన ముగించుకుని తిరిగి నగరానికి వస్తున్న సుధర్శన్ రెడ్డిని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఫయాజుద్దీన్,నగర అధ్యక్షుడు మహ్మద్ షకీల్,అమీర్ ఫాజిల్,మాజీ డిప్యూటీ మేయర్ మీర్ మజాజ్ అలీ,నగర కార్యదర్శి షహబాజ్‌తో పాటు పలువురు ఎంఐఎం కార్పొరేటర్లు,నాయకులు అడ్డుకున్నారు. అసదుద్దీన్ ఓవైసీపై వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై సలహదారు కాన్వాయ్ చుట్టూ గుమిగూడి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో అర్సపల్లి చెరువు వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. అసదుద్దీన్ ఓవైసీ తనకు మంచి మిత్రుడని,తన వ్యాఖ్యలను వాఖ్యలను వక్రికరించారని సుదర్శన్‌రెడ్డి వివరణ ఇవ్వడంతో వివాధం సద్దుమణిగింది .

మంత్రాల చేస్తున్నారని పరస్పర దాడులు

ఒకరికి జీవిత ఖైదు

ఇద్దరికి రెండు సంవత్సరాల కఠిన జైలుశిక్షలు

నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి

దారావత్ దుర్గా ప్రసాద్ తీర్పులు.

నిజామాబాద్ లీగల్,బతుకమ్మ :మశీత్రాలు తంత్రాలు, మూఢ నమ్మకాలు వెరసి గోరుతో పోయేది గొడ్డలి దాకా తెచ్చుకున్నారు అనేది ఒక సామెత. ముద్దాయిలు అందరు ఒకే కులస్థులు పగలు ప్రతీకారాలు కలిపి ఒకరిపై ఒకరు దాడులు,హత్యయత్నంలు పోలీసు స్టేషన్లో పిర్యాదులు.ఆసుపత్రులలో చేరికలు.కోర్టుల చుట్టు ప్రదీక్షణలు.కౌంటర్ క్రిమినల్ కేసులు.ఒకే కులస్థులు.ఒకే గ్రామస్తులు పొద్దుగాల్ల లేచి ముఖం చూసుకునే ఏదో ఒక సమయం,ఎదో ఒక బంధుత్వం కలగలసి ఉన్నవారు.రాజీయే రాజమార్గం అన్న న్యాయవాదుల మాట సద్దన్న మూట అని మరిచి కేసులతో లడాయి. చివరికి రెండు కుటుంబాలకు చెందిన ముగ్గురు జైలుపాలు అయ్యారుఒకరిపై హత్యయత్నం కేసులో చేసిన కంతి శ్రీకాంత్ కు జీవిత కారాగార శిక్ష విదిస్తూ నిజామాబాద్ నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ గురువారం తీర్పు వెలువరించారు.తీర్పులోని వివరాలను డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ రజని వివరించారు. ఆర్మూర్ మండలం దేగామ్ గ్రామస్తులు అయిన అయినార్లగంగాధర్,నాగరాజు,శ్రీకాంత్,చంద్రకాంత్,రాజు లకు కంతి శ్రీధర్,శ్రీకాంత్,అయినార్ల అశోక్,కంతి బడ్డెమ్మ,కంతి సరిత ల కుటుంబాల మధ్య మంత్రాలు చేస్తున్నారు,చేయిస్తున్నారు అనుమానాలు బలంగా ఉన్నాయి. ఒకరోజు గంగాధర్ అనవసరంగా తనను బూతుమాటలు తిట్టాడు కుల పెద్దలకు తెలిపారు. కుల పెద్దలు గంగాధర్ కు పదివేల జరిమానా విదిస్తూన్నట్లు కులంలో చెప్పారు.

కాని జరిమానా అతను కట్టలేదు. మంత్రాలు మా కుటుంబంపై గంగాధర్ చేయిస్తున్నాడనే అనుమానం తొ పదివేలు కట్టలేదు అనే కసి,కక్షలు కలగలసి పెంచుకున్న అన్నదమ్ములు కంతి శ్రీధర్,శ్రీకాంత్ లు 2025 సంవత్సరం మే 2 న ఉదయం దేగాం గ్రామ శ్రీలక్ష్మీ నారాయణ మందిరం దగ్గర ఎదురుపడ్డ అయినార్ల శ్రీకాంత్ తో గొడవపడి తమ వెంటతెచ్చుకున్న కత్తితో పొడిచి హత్యయత్నం చేశారనే నేర అభియోగాలు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ అధికారులు తమ చార్జీషీట్ లో తెలిపారు. ప్రధాన ముద్దాయిగా కంతి శ్రీధర్,రెండవ ముద్దాయిగా కంతి శ్రీకాంత్,మూడవ,నాల్గవ,ఐదవ ముద్దాలుగా అశోక్,బడ్డెమ్మ,సరిత లని పేర్కొన్నారు.కాని కోర్టు నేర న్యాయ విచారణలో రెండవ ముద్దాయి శ్రీకాంత్ పైన మాత్రమే హత్యయత్న నేరం రుజువు కావడంతో అతనికి జీవిత కారాగార శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా విదిస్తూ జడ్జి దుర్గా ప్రసాద్ తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా ఆరు నెలల జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. మిగతా ముద్దాయిలపైన హత్యయత్నం నేరం రుజువు కానందున నిర్దోషులుగా ప్రకటించారు.తండ్రికొడుకులకు రెండు సంవత్సరాల కఠిన జైలుశిక్ష.అయినార్ల గంగాధర్,అయినార్ల నాగరాజు,అయినార్ల శ్రీకాంత్,అయినార్ల చంద్రకాంత్,అయినార్ల రాజు లు మూకుమ్మడిగా రాళ్ళ,ఇటులకలతో తన కుమారులు కంతి శ్రీధర్,కంతి శ్రీకాంత్ లపై దాడి చేసి గాయపచారని కంతి బద్దెమ్మ పిర్యాదు చేసిన నేరంలో నేరంలో నేర విచారణ నిర్వహించిన అదనపు సెషన్స్ జడ్జి దుర్గా ప్రసాద్ గంగాధర్,నాగరాజు లకు రెండు సంవత్సరాల చొప్పున కఠిన కారాగార శిక్షలు పదివేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. జరిమానా కట్టని యెడల అదనంగా ఆరు నెలల జైలుశిక్షలు అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.మిగతా ముద్దాయిలపైన నేరారోపణలు రుజువు కానందున నిర్దోషులుగా ప్రకటించారు.

దుకాణాల సముదాయాల బహిరంగ వేలం

ఆర్మూర్, బతుకమ్మ :ఆర్మూర్ పట్టణ పరిధిలోని శ్రీ జంబి హనుమాన్ దేవస్థానం దుకాణాల సముదయం బహిరంగ వేలంను నేడు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ. ఓ కులకర్ణి రఘునాథ్, చైర్మన్ రేగుల్ల సత్యనారాయణలు తెలిపారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో దేవాలయం కు సంబంధించిన పలు దుకాణాలకు కిరాయి కొరకు బహిరంగ వేలం వేసి ఇచ్చుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఇట్టి వేలంలో పాల్గొన దలిచిన కిరాయిదారులు రూ. 10,000 అక్షరాల పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా వారు కోరారు. వేలం షరతులు వేలం నిర్వహించు గంట ముందు తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు.